## ఘణంగా మేడే వేడుకలు


జెండాను ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

**బత్తలపల్లి, మే 1 ప్రభాతవార్త :** మండలకేంద్రంలో మేడే వేడుకలు కార్మిక లోకం ఘణంగా నిర్వహించారు. సోమవారం నాలుగురోడ్ల కూడలిలోని హమాలీ యూనియన్ కార్యాలయం వద్ద చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకా చలపతిలు మేడేను పురస్కరించుకుని జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికులందరూ ఏకమై కార్మికులపై జరుగుతున్న ఒత్తిళ్లను ఎదిరించి పనిగంటలను పరిమితం చేసేలా విజయం సాధించారన్నారు. అయితే నేటి కేంద్ర ప్రభుత్వం కార్మికులపై అనేక రకాల ఆంక్షలను, ఒత్తిళ్లను పెంచుతూ ఉద్యోగాలు ఊడగొట్టేటందుకు చట్టాలను మార్పుచేస్తోందన్నారు. ప్రధానమంత్రి తాము కార్మికులకు అనేక సంక్షేమ పధకాలు పెడుతున్నామని, తాము మొదట కార్మికులమని చెబుతూనే నిరంకుశ విధానాలను తెరపైకి తెస్తున్నారన్నారు. దేశ ప్రజల ప్రయోజనాలను కార్పొరేట్ సంపన్న వర్తాలకు దోచి పెడుతున్న బిజేఇ ప్రభరుత్వాన్ని గద్దె దించినపుడే కార్మిక హక్కులు , దేశ ప్రజల ప్రయోజనాలు సంరక్షించబతాయని అన్నారు. అంతకు ముందు ఇటీవల మరణించిన హమీలి కిష్ట చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య, బండల వెంకటేశు, గుండా ఓబిళేషు, మమాలీ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ దేవాలయం నిర్మాణానికి ఎంఎల్ఏ సతీమణి విరాళం


అంకాలమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం అందిస్తున్న ఎంఎల్ఏ సతీమణి సుప్రియ

**బత్తలపల్లి, మే 1 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో నిర్మించ బోయే అంకాలమ్మ దేవాలయానికి ఎంఎల్ఏ సతీమణి కేతిరెడ్డి సుప్రియ విరాళం అందించారు. సోమవారం ఎస్సీ కాలనీకి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యులు అక్కిం నరిసింహుడు, సహకార పంఘం డైరెక్టర్ ఈడిగ కాశప్ప తదితరులు ఎంఎల్ఏ స్వగృహానికి వెళ్లగా ఎంఎల్ఏ సతీమణి రూ. 50వేలు విరాళం అందించారు. దేవాలయ నిర్మాణానికి విరాళం అందించిన కేతిరెడ్డి సుప్రియకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముసలప్ప, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## కుర్ణి కులస్తుల సంక్షేమం, అభివృద్ధికి కృషి

**-ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**


**-కుర్ణి కులస్తుల కమ్యూనిటీహాల్‌కు 20 సెంట్ల స్థలం కేటాయింపు**


కుర్ణి కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, మే 1 ప్రభాతవార్త :** కుర్ణి కులస్తుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి భరోసా ఇచ్చారు. పట్టణంలోని ఎస్.ఆర్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం ఉరవకొండ నియోజకవర్గ కుర్ణి కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనం జరుగగా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగలలిత, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుర్ణి కుల సంఘం నాయకులు గడిగే సూర్యనారాయణ, నాగరాజు తదితరుల నేతృత్వంలో జరిగిన సమ్మేళనంలో ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయితీ కుర్ణి కులస్తుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించిన 20సెంట్ల స్థలం తీర్మాణ పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కులపెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత చేనేత కులాల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నారని అందులో భాగంగానే కుర్ణి కులానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారని నియోజకవర్గం నుండి జి.మంజుల రాష్ట్ర డైరెక్టర్‌గా ఉన్నారన్నారు. పట్టణంలో 900 మందికి నేతన్న నేస్తం సాయం అందుతుండగా అందులో 100 మంది కుర్ణి కులస్తులేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుర్ణి కుల సంఘం నాయకులు సూర్యప్రకాష్, వీరశేఖర్ కుళ్లాయిబాబు, బండయ్య, తిప్పయ్య, సాయికిరణ్, ఎర్రిస్వామి, చంద్రశేఖర్, రాఘవేంద్ర, చంద్రశేఖర్, ఎర్రిస్వామి, మల్లికార్జున, శేఖర్, విజయ్‌కుమార్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయండి

**-నూతన అశ కార్యకర్తలకు సూచించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**


నూతన ఆశ కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, మే 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సూచించారు. ఇటీవల నూతనంగా ఎంపికైన ఆశ వర్కర్లు సోమవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసిసన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వారితో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడుతూ ప్రజలకు పట్టణ,గ్రామీణప్రాంతాల్లో అందుబాటులోవుండి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో వైద్య సేవలు మెరుగుపడాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి విలేజ్ హెల్త్ క్లీనిక్‌లు ఏర్పాటు చేసి ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని తీసుకొచ్చి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వివరించారు. పాదయాత్రలో ఇచ్చిన హామీకు అనుగుణంగా 3వేల రూపాయలున్న ఆశ వర్కర్ల జీతాలను 10వేల రూపాయలకు పెంచారన్నారు. జీతాల కోసం ఆశ కార్యకర్తలు ఆందోళనలు చేస్తే గత ప్రభుత్వాలు గుర్రాలతో తొక్కించాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, సర్పంచ్ మీనుగ లలిత, ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జోగి వెంకటేష్, వార్డు సభ్యులు వశికెరి మల్లికార్జున, పద్మావతి, ఎంపీటీసీ వన్నూరుసాబ్, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, నాయకులు నిర్మల, జోగి భీమన్న, రామిరెడ్డి, అమర్నాథ్, శర్మస్, విజయ్, మనోహర్, మూర్తి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## 10వతేదీలోపు ఈకెవైసి చేయించుకోవాలి

**గుత్తి, మే 1 ప్రభాతవార్త**

గుత్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని రాష్ట్ర పెన్షనర్లు ఈ నెల 10వతేదీలోపు తమ ఈకెవైసి చేయించుకోవాలని పెన్షనర్ల సంఘం అధ్యక్షులు అబూబకర్, కార్యదర్శి జెన్ని కుళ్లాయిబాబులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేయించుకోని పెన్షనర్లు ఉప ఖజానా కార్యాలయంలో నిర్ణీత వ్యవధిలోగా తమ ఈకెవైసి చేయించుకోవాలని వారు సూచించారు. వివరాలకు సంఘం కార్యాలయంలో సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

## పెన్నహోబిళ క్షేత్రంలో అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

**-ఆందోళన కార్యక్రమాలు చేసినా అధికారులు పట్టించుకోకపోవడం దారుణం-విలేఖరులతో సీపీఎం పార్టీ ఉరవకొండ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్**

**ఉరవకొండ, మే 1 ప్రభాతవార్త :** జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన పెన్నహోబిళం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోతోందని అయినా దేవాదాయశాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్ వాపోయారు. సోమవారం ఆయన ఉరవకొండలో విలేఖరులతో మాట్లాడారు. ఆలయంలో అవినీతిపైన సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గతంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. దేవాలయ భూములను ప్రైవేటు వ్యక్తులు లక్షలాది రూపాయలకు కొనడం, విక్రయించడం చేస్తున్నా లంచాల మత్తులో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఆలయ భూములను భూమిలేని పేదలకు గుత్తకు ఇవ్వాల్సి పోయి రాజకీయ పలుకుబడి కల్గిన వ్యక్తులకు ఎకరాలకు ఎకరాలు ధారాదత్తం చేస్తున్నారన్నారు. ఆలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై పిర్యాదు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. కొందరు గత 15 నుంచి 20 సంవత్సరాలుగా అక్కడే పాతుకుపోయారని వారే అవినీతిని పెంచి పోషిస్తున్నారన్నారు. నూతన రథం తయారీకు భక్తుల నుండి లక్షలాది రూపాయల విరాళాలు సేకరించి రథాన్ని తయారు చేయించకుండా రెండు రోజుల్లో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయనంగా రథానికి మరమ్మతులకు ఉపక్రమించి ఎలాంటి జాగ్రత్తలు పాటించకపోవడంతోనే వందలేళ్ల చరిత్ర కల్గిన రథం కుప్పకూలి ధ్వంసమై కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న ఆలయ అధికారి, కొందరు సిబ్బందిపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఎన్.మధుసూదన్ డిమాండ్ చేశారు.

## పెన్నహోబిళ క్షేత్రంలో ఏర్పాటైన రాతి స్వాగత ముఖ ద్వారం

**-రూ.15 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయించిన అనంతపురం మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ జి.నారపరెడ్డి, జి.ఓబురెడ్డి సోదరులు**


భారీ క్రేన్ సాయంతో స్వాగతం రాతి తోరణాన్ని ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మే 1 ప్రభాతవార్త :** జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిళంలో ఉరవకొండ రోడ్డు వైపున అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కన రాతి స్వాగత ముఖ ద్వారాం ఏర్పాటు పనులు దాదాపు పూర్తి కావచ్చాయి.


దాతలు అనంతపురం మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ జి.నారపరెడ్డి, ఆయన సోదరుడు జి.ఓబురెడ్డి

గార్లదిన్నె మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన అనంతపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ జి.నారపరెడ్డి, ఆయన సోదరుడు జి.ఓబురెడ్డిలు దాదాపు 15 లక్షల రూపాయల వ్యయంతో రాతి స్వాగత ముఖ ద్వారాన్ని ఏర్పాటు చేయిస్తున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి నెలలో స్వాగత ముఖ ద్వారం ఏర్పాటు పనులు ప్రారంభంకాగా సోమవారం భారీ క్రేన్లతో రాతి స్తంభాలు నిలిపగా పనులు దాదాపు పూర్తి అయ్యాయినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా దాతలు జి.నారపరెడ్డి, జి.ఓబురెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ లక్ష్మినరసింహస్వామిని ఇంటి ఇలవేల్పుగా కొలుస్తామని ఆయన ఆలయానికి స్వాగతం ద్వారం ఏర్పాటు చేయించడాన్ని పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. కాగా రాయల కాలం నాటి రాజసం ఉట్టిపడేలా నూతన రాతి ముఖ ద్వారం రూపుదిద్దుకోవడం విశేషంగా చెప్పాలి.

## ఘనంగా మేడే వేడుకలు


భవన కార్మికులు ర్యాలీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, మే 1 ప్రభాతవార్త :** పట్టణంలో సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించుకున్నాయి. ఈ సందర్భంగా భవన కార్మికల సంక్షేమసంఘం అధ్యక్షులు, వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరాతో పాటు పెద్దఎత్తున కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మన్రో సత్రం వద్ద ఏర్పాటు చేసిన సభలో మున్సిపల్‌కమీషనర్ శ్రీనివాసులు, తహశీల్దార్ మహబూబ్‌బాషలు మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విరించారు. అదేవిధంగా ఆర్టీసి డిపోలో కార్మికులు మేడే వేడుకలను నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో గాంధీచౌక్ వద్ద రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, కార్యదర్శి నూర్‌మహమ్మద్, నిర్మలలు పతాకావిష్కరణ గావించారు. టమోటా మార్కెట్‌లో హామాలి వర్కర్స్ ఆధ్వర్యంలో సిపిఐ కార్యదర్శి రామదాసు పతాకావిష్కరణ గావించారు. ఆయా కార్యక్రమాల్లో మల్లి కార్జున, నాగార్జున, దేవేంద్ర, చంద్ర, నరసింహయ్య, వెంకటరామిరెడ్డి, జెవివి నాయకులు శ్రీధర్‌గౌడ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు


మేడే వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**రొద్దం,మే 01, ప్రభాతవార్త:** మండలంలో 137వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం నేడు మేడేవేడుకల్లో పాల్గొన్నఅంగన్‌వాడి, ఆశ, గ్రామ పంచాయితి, సివిల్‌సప్లై హామాలి, అటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, తోపుడు బండ్ల కార్మికులు జెండా అవిష్కరణ చేయడం జరిగింది. 8 గంటల పని విదానం కోసం చికాగోలో శ్రామికులు అమరులైన కార్మికుల గుర్తుగా మేడే కార్యక్రమాన్ని అనేక పోరాటలు చేసి సాధించుకున్న కార్మికుల హొక్కులను నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయి. శ్రమ శక్తి అనిచివేతకు బానిస బతుకు ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చేప్పే విదంగా ఉద్యమాలు నిర్వహిస్తామని సిఐటియు యూనియన్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించాయి.

## పోలీస్ స్పందనకు 50 ఫిర్యాదులు


స్పందన ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, మే 01, ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ కార్యాల యం నందు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలు మూలలనుండి విచ్చేసిన ప్రజలద్వారా 50ఫిర్యాదులను జిల్లాఎస్‌పి ఎస్.వి. మాధవ రెడ్డి స్వీకరించారు. ప్రతి పిటిషనర్‌తో క్షుణ్ణంగా సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత స్టేషన్‌సిబ్బందితో ఫోన్‌లోమాట్లాడి త్వరగా సమస్య లను పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా కుటుంబ కలహాలు, అదనపు కట్నం కోసం భర్త/అత్తారింటి వేధింపులు, భూవివాదాలు, సైబర్, ఆర్థిక మోసాలు తదితర సమస్యలకు ప్రజలు స్వేచ్ఛగా ఎస్‌పికి విన్నవించుకున్నా రు. పోలీసు పరిధిలో ఉన్నవాటికి వెంటనే పరిష్కారం చూపాలని, ఎస్‌పి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి కె.వి.రామకృష్ణ ప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రడెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పావగడ తాలూకా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ హయాంలోనే

**- మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య**


కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య

**పావగడ, మే 1 ప్రభాతవార్త :** పావగడ నియోజకవర్గం అభివృద్ధి చెందింది అంటే కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అని మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య పేర్కొన్నారు. సోమవారం మే 10న జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హెచ్‌వి.వెంకటేష్ తరుపున ప్రచార సభలో పాల్గొని ప్రసంగించారు. తుంగభద్ర డ్యాం నుంచి కూడ్లిగి చెలికెర, పాల్గొనడం తాలూకాలకు త్రాగునీటి కోసం 2200 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తాలూకాలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద సోలార్ పార్కు 2000 మెగా వ్యాట్స్ ఉత్పత్తి సోలార్ పార్క్‌ను నిర్మించింది కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలోనేనని తెలియజేశారు. అప్పర్ భద్ర యోజన ప్రారంభించి వాటి ద్వారా తాలూకాలోని చెరువు లన్నింటికి నీటిని నింపే కార్యక్రమం చేపట్టింది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, వీటితో భూగర్భ జలాలు పెరిగి రైతులు పంటలు పండించుకునేందుకు అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటరమణప్ప, పార్టీ అభ్యర్థి హెచ్‌వి వెంకటేష్, ఆంధ్ర మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్, పెనుకొండ శ్రీధర్, కోటా సత్యం, కాంగ్రెస్ పార్టీ మహిళా వర్కింగ్ కమిటీ మెంబర్ పద్మశ్రీ, మానం వెంకటస్వామి, శంకర్‌రెడ్డి, పావగడ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు


టీడీపీ కార్యాలయ ఆవరణంలో జెండా ఆవిష్కరణ చేస్తున్న టీడీపీ నాయకులు

**రామగిరి, మే 1 ప్రభాతవార్త :** మండల కేంద్రం రామగిరిలోని టీడీపీ కార్యాలయ ఆవరణంలో మేడే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించా రు. టీడీపీ నాయకులు మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక, కర్షకుల కోసం టీడీపీ కృసి చేస్తుంద న్నారు. కార్మికులు ఎన్నో రోజులు పోరాటాలు చేసి వారి కోర్కెలు, పని గంటలు సడలింపును సాధజంచారని, మేడే అవతరణ గురించి టీడీపీ నాయకులు వివరించారు. అదే విధంగా పేరూరులో ఇటుకలు తయారు చేసే కార్మికులు రామాంజినేయులు ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. రామగిరి గాలిమరలు, పలుచోట్ల మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు రంగయ్య, సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు, పరందామయాదవ్, మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతిప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి సుబ్బరాయుడు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోతన్న, టిఎన్‌టియుసి కార్యదర్శి విశ్వనాథ్, తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్‌నాయుడు, ఎస్.ఆంజినేయులు, మాజీ సర్పంచు శ్రీనివాసులు, పేపర్‌శీన, గుర్రం శీన, క్రాంతి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే


జెండావిష్కరిస్తున్న కార్మిక నాయకులు

**శ్రీనత్యసాయి జిల్లా (వైద్యం) మే 01 ప్రభాతవార్త:** పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు ఇంతాయజ్ బాషా, రామకృష్ణ, సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్, కార్మికులు, యూనియన్ నాయకులు నరసింహ, పెద్దన్న, రామయ్య, గోవిందు, సాయి, జానకీ రామయ్యలు మే దేను నిర్వహించారు. ఈ సందర్భంగా జెండావిష్కరణ చేసి వారు మాట్లాడుతూ, ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని, మేడేను పురస్కరించుకొని పుట్టపర్తి మండలంలో 137వ మేడే వేడుకలు జరుపుకోవడం జరిగిందన్నారు. 1886 మే నెలలో చికాగో నగరంలో 8 గంటల పనిదినం కోసం జరిగిన పోరాట ఫలితమే మే డే అని ఆ తరువాత ప్రపంచంలోని అన్ని దేశాల్లో కార్మిక వర్గం 8 గంటల పనిదినాన్ని సాదించినందని, పనిగంటలేకాకుండా కార్మిక హక్కులను కూడా సాధించుకున్నట్లు తెలియజేశారు. దేశ వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగాలను ప్రైవేటు పరం చేస్తూ, ప్రభుత్వ, ప్రజల ఆస్తులు తాకట్టు పెడుతున్నాయన్నారు. యేటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి గద్దెనెక్కిన మోడి సర్కార్ ఆ హామీనే మరచిపోయారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయాలని చూస్తోందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం నోరు మెదపక పోవడం చాలా దుర్మార్గమన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి వారి జవితాలను ప్రగతి పథంలో నడిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

**కొత్తచెరువులో...** మండలకేంద్రమైన కొత్తచెరువులోని జిల్లా కార్మిక శాఖ కార్యాలయం నందు, విఆర్ఎలు నాలుగు రోడ్ల కూడలిలో, పంచాయతీ కార్మికులు పంచాయతీ కార్యాలయంలో, కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## నూతన డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన వాసుదేవన్


ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందిస్తున్న డిఎస్‌పి వాసుదేవన్

**శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), మే 01, ప్రభాతవార్త**

పుట్టపర్తి నూతన డిఎస్‌పిగా సోమవారం వాసుదేవన్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం స్తానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలని, తారతమ్యాలు చూపకుండా ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు.

## అతివేగంగా, ర్యాష్ డ్రైవింగ్ ద్విచక్ర వాహనాలను నడిపే వారిని అరికట్టండి

**అగళి, మే1 ప్రభాతవార్త :** మండలంలో కొందరు ఆకతాయిలు ద్విచక్ర వాహనాలను అతివేగంగా, ర్యాష్ డ్రైవింగ్ తోలుతూ పాదాచారులకు ఇబ్బందులకు కలిగిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా అగళి, ఎంఎం పాళ్యం, నర్సాంబుది తదితర గ్రామాల వైపు నుంచి ఎక్కువగా వాహనాలు వేగంగా వస్తుంటాయి. ఒకే వాహనంలో ముగ్గురు నలుగురిని వేసుకుని ర్యాష్‌గా, వేగంగా శబ్దాలు అధికంగా చేస్తూ బండ్లను తోలడం మూలంగా పాదాచారులు, మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ వాహనం వచ్చి ఎవరికి గుద్దుతుందోనని వారు భయం భయంగా నడవాల్సి వస్తోంది. మండల కేంద్రంలో మరీ అధికంగా ఈ ద్విచక్ర వాహన చోదకులు ఉన్నారు. కావున సంబంధిత పోలీసులు చొరవ తీసుకుని అతివేగంగా ద్విచక్ర వాహనం తోలే వారితోపాటు ఆటోలు తోలే వారిని అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మొద్దు నిద్రలో వైఎస్ఆర్ ప్రభుత్వం

**రొద్దం,మే 1,ప్రభాతవార్త:** తురకలాపట్నం గ్రామంలో ఇదేం కర్మ కార్యక్రమాన్ని జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు మరియు సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బి.కె. పార్థసారథి అదేశాల మెరకు గ్రామ నాయకులు బోయ బడిగి అంజినప్ప,గాజుల శ్రీరాములు,కమ్మ ప్రశాంత్, కురుబ రవి,బడప్పగారి నారాయణ,మీడాగెసి కాంత,మెకానిక్ బొయ శీన,ఈడిగ నరసింహులు, చాకలి శివ,చాకలి పాపన్న,చాకలి మారుతి,ఉప్పర నరసింహంప్ప, ఉప్పర శివానంద,ఈశ్వరప్ప, ఉప్పర సోము,బాబన్న, సుబ్బన్న, చక్రి,నాగేంద్ర, సుబ్బరాయుడు,మాల రామాంజనప్ప,కురుబ నాగరాజు,కురుబ చంద్ర,మాల విజయ్,మరియు టాడిపి కుటుంబ సభ్యులు డోర్ టు డోర్ తిరిగి ప్రభుత్వ వైపల్యాలను ప్రజలకు తెలపడం జరిగింది.అదే విదంగా గ్రామాలకు దగ్గరగా ఉన్న పారెస్టులో రైతు పసువులు మేతకు అనుకులంగా ఉండేది.కాని ఈ ప్రభుత్వ నిర్ణయాల వల్ల మేత లేకుండ పోయింది.టిడిపి ప్రభుత్వంలో అడవి అంతా పారెస్టు అదికారులు లేబర్‌ని పెట్టి మేతను అగ్నికి అహుతి కాకుండ కాపాడేవారు.ఈ ప్రభుత్వం ఎమాత్రం అలోచించకుండ మొద్దు నిద్రలో పడింది.అటవీశాక అధికారులు,ప్రజాప్రతినిదులు అలోచించి తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

## బిసి కాలనీలో సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎంపిపి కరణం పుష్పావతి


పనులు ప్రారంభిస్తున్న ఎంపిపి పుష్పావతి

**విడవనకల్లు, మే 1 ప్రభాతవార్త :** మండలంలోని గడేకల్లు గ్రామంలో సోమవారం ఎంపిపి కరణం పుష్పావతి సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మారెమ్మ గుడి నుండి దిబ్బులమ్మ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డిని కాలనీవాసులు కోరారు. ఆయన పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడి ఇచ్చిన హామీ మేరకు 12 లక్షల రూపాయల అంచనాతో నిదులు మంజూరు చేయించి అనుమతులు ఇప్పించారన్నారు. ఎంపిపి కరణం పుష్పావతి మొదట మారెమ్మ గుడి దగ్గర పూజలు చేసి సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి సిఎం జగనన్నకు రెండు కళ్లు అని, ఆ రెండింటిలో ఏది తక్కువ చేయడంలేదని, కేవలం ఎల్లో మీడియా విషప్రచారం మాత్రమేనని బిసి కాలనీవాసులు 15 సంవత్సరాలు నుండి కోరుతున్న రోడ్డు కల జగనన్న ప్రభుత్వంలో నెరవేరుతోందన్నారు. పనులు కూడా అతిత్వరలోనే ప్రారంభం అవుతాయని ఎంపిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు కరణం భీమిరెడ్డి, సర్పంచు సుశీల, ఎంపిటిసి ఓబులేసు, పంచాయతీ సెక్రటరీ సోమయ్య, శిల్ప, వైసిపి నాయకులు ఉమాశంకర్, మాల్యం ఎర్రన్న, సురేష్‌యాదవ్, మాధవరెడ్డి, మనోహర్, లాలెప్ప, రంగమ్మ, లింగమ్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం- ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

**గుడిబండ, మే 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గణేమోరుబాగిల్‌గ్రామ పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తిప్పేస్వామి ముఖ్య అతిధిగా హాజరై ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాధమ్మ, జడ్పిటిసి భూతరాజు, సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్, జెసిఎస్ కన్వీనర్ శివకుమార్, సర్పంచు డీఎల్ ఎంజారేగౌడ్, వైకాపా నాయకులు గుప్తా, రమేష్, పాండు, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ చిత్రపటాలను చించి వేసిన పల్లె


సిఎం జగన్ చిత్రపటాలను చించి నిరసన తెలుపుతున్న పల్లె, తెదేపా నాయకులు

**పుట్టపర్తిటౌన్, మే 01, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ రాక్షస పాలన సాగుతోందని, 11 కేసుల్లో ముద్దాయి, క్రిమినల్ అయిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని పాలించడం సిగ్గుచేటని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం టిడిపి నాయకులు నిరసన కార్యక్రమాలకు దిగుతారన్న సమాచారంతో పోలీసులు టిడిపి కార్యాలయం ముందు పహారా కాచారు. దీంతో మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్ చిత్రపటాలను చించి ఆ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగేళ్ళలో ఇసుక, మట్టి, గనులు, లిక్కర్ మాఫియ ద్వారా లక్షల కోట్లు దోచుకున్నారన్నారు. రాష్ట్రంలో 10.31 లక్షల కోట్లు అప్పులు చేసి సగటున తలకు 1.70 లక్షల అప్పు రుద్దారని, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, రుణమాఫీ, డ్రిప్ పరికరాలు, స్ప్రింక్లర్లు ఇవ్వక, రైతులకు గిట్టు బాటు ధరలేక 3,100 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని మండిపడ్డారు. ఈ నెల 9న జగనన్నకు చెబుదాం కార్యక్రమం చేపట్టారని, ఏమని చెప్పేదని, ఇసుకధర పెరిగిందనా, రాష్ట్రంలో దోపిడీలు, దౌర్జన్యాలు పెరిగాయనా? ఉద్యోగులకు 1వ తేదిన జీతాలు ఇవ్వలేదనా? ప్రతి 8 గంటలకు ఒక మానభంగం జరుగుతోందనా? ఏమి చెప్పాలి, ఏ వర్గం సంతోషంగా ఉందని చెప్పాలని ప్రశ్నించారు. విశాఖ ఉక్కును కేంద్రం ప్రైవేటు పరం చేస్తుంటే ఈ చేతగాని ప్రభుత్వం చూస్తూ ఉందన్నారు. పోలవరం పూర్తి కాలేదని, సొంత బాబాయినే హత్య చేస్తే నిందితులకు జగన్ కొమ్ముకాస్తున్నాడని, డ్రైవింగ్ చేతకాని వారికి వాహనం ఇస్తే ఎలా నడుపుతాడో జగన్ పాలన అలా ఉందన్నారు. ప్రతిపక్షాన్ని పోలీసులతో అణచివేయాలని చూస్తున్నారని, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని 2024 ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి మహ్మద్ రఫీ, రాయలసీమ జోనల్ కో ఆర్డినేటర్ ఎల్ఐసి నరసింహులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జిల్లా అధికార ప్రతినిధి సాలక్కగారి శ్రీనివాసులు, నాయకులు శ్రీరామ్ రెడ్డి, పుల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## బృంగి వాహనంపై ఊరేగిన సంగమేశ్వరుడు


బృంగి వాహనంపై ఊరేగిస్తున్న సంగమేశ్వరుడు దృశ్యం

**పుట్టపర్తి, మే 01, ప్రభాతవార్త :** కొత్తచెరువు మండల కేంద్రంలోని సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క వాహనంపై స్వామి వారిని ప్రత్యేక అలంకరణలో గ్రామ పురవీధుల గుండా ఊరేగించడం జరుగుతోంది. అందులో భాగంగా సోమవారం రాత్రి 7 గంటల సమయంలో మూడవ రోజు బృంగి వాహనంపై శ్రీ సంగమేశ్వర స్వామి వారిని ఊరేగించారు. భక్తాదులు స్వామి వారికి కొబ్బరి కాయలు కొట్టి మొక్కుబడులుతీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సాయినాథ్ శర్మ, ఆలయ ధర్మకర్త కెసి మనోహర్, కందికేరి వంశస్తులు పాల్గొన్నారు.

# ఎర్ర జెండాలు పాతిన నిరుపేదలు

## - 14 నెలలుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి అలిసిపోయాం -పేదలకు పట్టాలు మంజూరు చేయాలి - సిపియం,సిఐటియు డిమాండ్

నల్లచెరువు, మే 1, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కే.పూలకుంట రోడ్డులో గల ప్రభుత్వ భూమిలో ఇల్లులేని నిరుపేదలు సిఐటియు, సిపియం పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతి గుడిసెలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ మాట్లాడుతూ ఇల్లులేని నిరుపేదల కోసం 14 నెలల క్రితం ఇదే భూమిలో ఇళ్ళ పట్టాలు మంజూరు చేయమని రెవెన్యూ అధికార ులను కోరుతూ జెండాలు పాతామని, ఇప్పుడు రెవెన్యూ అధికారులు అర్హులైన వారికి గుర్తించి ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని, ధరఖాస్తు చేసుకోమన్నారు. సుమారు 194 మంది పేదలు దరఖా స్తు చేసు కున్నారు కానీ ఇంతవరకు పట్టాలు ఇచ్చిన పాపాన పోలేద ని, వాటి గురించి ఆలోచించడం మానేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి మాత్ర లక్షల ఇల్లు పేద ప్రజలకు కట్టిసా_నని ప్రగల్బాలు పలుతు న్నారన్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అందుకే ఇళ్లులేని నిరుపేద ప్రజలతో కలిసి జెండాలు పాతి అక్కడ గుడిసెలు వేసుకున్నామని, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు అర్హులను గుర్తించి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని కోరారు.



మే' డే 'సందర్భంగా జెండాలు ఆవిష్కరణ



నివాసం కొరకు స్థలాలుపై గుడారాలు వేస్తున్న నిరుపేదలు

ఇప్పటికైనా మండల వ్యాప్తంగా కనీ సం ఒక ఇంటిని కూడా నిర్మించలేదని, మండల నాయకులు, రెవె న్యూ అధి కారులు పేద ప్రజలను పట్టించుకోవడంలేదని, అందుకే పేద ప్రజ లతో కలిసి గుడిసెలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీరాములు, సిఐటియు మం డల కార్యదర్శి రామకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం సదాశివ, బాబయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రమేష్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలి - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మే 1 ప్రభాతవార్త

ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మేడే వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 137వ మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి నియోజకవర్గం ప్రజ లకు మేడే శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1886 మే నెలలో చికాగో నగరంలో 8 గంటల పనిదినం కోసం జరిగిన పోరాట ఫలితమే మేడేగా జరుపుకోవడం జరుగుతోందన్నారు. తరువాత ప్రపంచంలోని అన్ని దేశాల్లో కార్మిక వర్గం 8 గంటల పనిదినాన్ని సాధించి పని గంటలే కాకుండా కార్మిక హక్కులను కూడా సంపాదించుకుందన్నారు. నేడు కార్మిక హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందంటే దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వ, ప్రజల ఆస్తులను తాకట్టు పెడుతున్నాయన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడి సర్కార్ గద్దెనెక్కి ఆ హామీనే మరిచిపోయిందన్నారు. కార్మికులు పోరాడి సాధించు కున్న విశాఖ ఉక్కును కేంద్రం ప్రైవేటు వ్యక్తుల కు దారాదత్తం చేయాలని చూస్తోందని దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం నోరు మెదపక పోవడం చాలా దుర్మార్గమన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేసి వారి జీవితాలను ప్రగతి పథంలో నడిపించాలని ఈ సందంర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, సిపిఐ, సిపిఎం కార్యకర్తలు, జె.సి అభిమానులు పాల్గొన్నారు.



కేక్ తినిపిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

## కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కదిరి, మే 01 ప్రభాతవార్త

కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణ ంలోని విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఉద్యోగులు నిర్వహించిన మేడే ఉత్స వాల్లో కదిరి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కార్మికుల శ్రమను గుర్తించి ప్రత్యేక ప్రాధాన్యతను కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూసే విధంగా జగనన్న పాలన కొనసాగి స్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏడిఏ షాజహాన్ బాషా, ఏఈలు శ్రీనివాస్‌నాయక్, చెన్నకృష్ణ, చంద్రనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కందికుంట

తనకల్లు, మే 1, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బొంతలపల్లి మాజీ జెడ్పిటిసి రవీంద్రారెడ్డి కుమారుడు ఓం ప్రకాష్ మరణించిన విషయం తెలుసుకున్న టిడిపి నియోజ కవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఓంప్రకాష్ భౌతికకా యానికి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మీ కుటుంబానికి మన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. కందికుంట వెంకటప్రసాద్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

## అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి



వరి పంటను పరిశీలిస్తున్న రైతుసంఘం నాయకులు

యల్లనూరు, మే 1 ప్రభాతవార్త

మండలంలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతుసంఘం నాయకులు రాజారామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన యల్లనూరులో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షానికి సాగులో వున్న మొక్కజొన్న, అరటి, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. వెంటనే వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు నష్ట పరిహారం అదేవిధంగా చూడాలన్నారు. వరి పంట ఎకరానికి 40 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి సాగుచేయగా పది రోజుల్లో పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షానికి పంట నేలకొరిగి గింజలు రాలిపోవడంతో పాటు నీటిలో మునిగిపోవడం వల్ల మోసులు రావడం జరిగిందన్నారు. కావునా అధికారులు వెంటనే స్పందించి పంటలు దెబ్బతిన్న రైతులకు తక్షణమే పరిహారం అందేవిధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార య్రక్రమంలో మండల రైతుసంఘం నాయకులు రమేష్, ఓబులేసు, రైతు నారాయణస్వామి, కిట్ట, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, మే 1 ప్రభాతవార్త

పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి సోమవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమి చ్చారు. ఉదయం స్వామివారికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామిలు పంచామృ తాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మవారికి మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు కుంకుమా ర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవా రిని ప్రత్యేక పూలతో అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

## కదిరి డిఎస్పీగా శ్రీలత

కదిరి, మే 01 ప్రభాతవార్త

కదిరి పోలీస్ సబ్‌డివిజన్ అధికారిగా డిఎస్పీ శ్రీలత సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డిఎస్పీ భవ్య కిషోర్ రేణిగుంటకు బదిలీ కాగా ఆమె స్థానంలో శ్రీలతను నియమించారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన డిఎస్పీ శ్రీలత మాట్లాడుతూ.. కదిరి సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడటానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. స్థానిక పరిస్థితులు పరిశీలించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతోపాటు నిరుపేదల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన డిఎస్పీకి సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు అభినందనలు తెలిపారు.



జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపిడిఓ

గాండ్లపెంట,

మే 1, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కటారు పల్లి గ్రామ పంచాయతీ లోని జురుకువారిపల్లి గ్రామంలో జరు గుతున్న ఉపాధి పనులను ఎంపిడిఓ అంజినప్ప సోమవారం తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో మాట్లా డుతూ గరిష్ట వేతనం రూ. 272 రూపాయలు వచ్చేలా పనిచేయాలని, 100 రోజులు పని కల్పించడంలో భాగంగా పనిచేస్తున్న ప్రతి కుటుంబానికి పని కల్పించుటకు అక్కడి పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్, క్షేత్ర సహాయకులకు తెలియజేశారు. ప్రస్తుతం అకాలవర్షాల కారణంగా కూలీలు పని చేయుటకు నేల స్వభావం అణువుగా ఉన్నందున మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నందున కూలీలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఎంపిడిఓ అంజినప్ప తెలియజేశారు. అదేవిధంగా వచ్చే ఆర్థిక సంవత్స రంలో పండ్లతోటు పెంపకం కొరకు ఆసక్తిగల చిన్న, సన్నకారు రైతులు సంబంధించిన గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు సంప్రదించి ధరఖాస్తులు అందజేయాలన్నారు.



ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ

## అర్హతే ప్రమాణంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.... గడపగడపలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

అనంతపురం రూరల్, మే01ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రతి గడపలోని వారికి అర్హతే ప్రమాణంగా సంక్షేమ ఫలాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందివడం జరుగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని సుందరయ్య కాలనీ, జాకీర్ కోట్టాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక ఎంపిటిసి కె.గాయిత్రిదేవి, మండల యూత్ కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసులు, సర్పంచ్ తేజశ్వణి, మండల, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేపట్టి ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్ని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గురించి ప్రజలను అడగడంతో వారి నుంచి విశేష స్పందన రావడం జరిగింది. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణీకంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఎంతో ఆదరణ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, బిసి నాయకుడు ధనుంజయ యాదవ్, ఎంపిపి గుజ్జలవరలక్ష్మి, వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి, జెడ్పిటిసి చంద్రకు మార్, మండల కన్వీనర్లు గోవిందరెడ్డి, పవన్‌కుమార్, బిసి సంక్షేమ సంఘంజిల్లా అధ్యక్షులు ఎంపిటిసివడ్డేశ్రీనివా సులు, నాయకులు, గుజ్జల ఈశ్వరయ్య,, అధికారులు ఎంపిడిఓబాబాఫకృద్దీన్, శ్రీవాసుల ఎరెడ్డి, పవన్, పంచాయితీకార్యదర్శి లక్ష్మినారాయణ, స్థానికనాయకులు, సచివాలయసిబ్బంది, వార్డు సభ్యులు, వలంటర్లీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పథకాల లబ్ది పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

కదిరి, మే 01 ప్రభాతవార్త

సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్, అంగన్‌వాడీ, హమాలీ, అగ్రికల్చర్, కార్మికుల ఆధ్వర్యంలో సోమవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిఐటియు నాయకులు జివిఎల్ నరసిహులు, జగన్‌మోహన్, రామ్మోహన్‌ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 18వ శతాబ్దంలో పనిగంటల కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన అమజీవుల త్యాగాలను స్మరించుకుంటూ జరుపుకునేదే మేడే అన్నా రు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను సవరించి పెట్టుబడి దారులకు ప్రయోజనం కలిగిస్తున్నాయన్నారు. 8 గంటల పనిదినాలకు తూట్లు పొడిచి, 12 గంటలు పని చేయించాలని చట్టాలను చేయడం దుర్మార్గమన్నారు. కార్మికులంతా ఐక్యమై మతోన్మాద విధానాలకు ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాబ్‌జాన్, కృష్ణనాయక్, మాధవి, సుమలత, శివ, తిరుపాల్, జనార్ధన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులంతా సంఘటితం కావాలి

గాండ్లపెంట,

మే 1, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం కార్మికులంతా సంఘటితం కావాలని సిపియం నాయకులు కెకె.రాజారెడ్డి పిలుపునిచ్చారు. మే ' డే ' సందర్భంగా సోమవారం మండలంలోని పౌర సరఫరా గిడ్డంగి వద్ద సిపియం పార్టీ ఆధ్వర్యంలో మే ' డే 'కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అనంతరం సిపియం నాయకులు రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించిన హక్కులను నేటి ప్రభు త్వాలు కాల రాస్తున్నాయని పరామర్శించారు. కార్మికులకు చాలీచాలని జీతాలు అంద జేస్తుం దని తెలిపారు. అంతేకాకుండా తమ హక్కులను సాధించడం కార్మి కులంతా ఏకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివి ల్ సప్లై డిటి బాబారావు, రైతు సంఘం నాయకులు ఖాదర్‌భాషా, హమాలీ సంఘం నాయకులు కొండయ్య, గంగన్న, ఆదెప్ప, నరసింహులు పలువురు కార్మికులు పాల్గొన్నారు.



మే ' డే ' కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు

## యల్లనూరులో మేడే వేడుకలు



మేడే జెండా ఎగురవేస్తున్న దృశ్యం

యల్లనూరు, మే 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకుడు రాజారామిరెడ్డి ఆధ్వర్యంలో మేడే జెంగా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ప్రపంచ ఉద్యమాలకు ఒక వేగుచుక్క లాంటిదన్నారు. బిజెపి రెండవ మారు అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో వున్న నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేసి వాటి స్థానంలో 44 కార్మిక చట్టాలు తీసుకుని వస్తామని చెప్పి ఈ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందన్నారు. అంతేకాకుండా దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు యాజమాన్యానికి అమ్మడం జరుగుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధంగా వుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఓబులేసు, రమేస్, డేనియల్, అంగన్‌వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు నాగేశ్వరమ్మ, హేమావతి, జయలలిత, పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య యత్నం

ఓబుళదేవరచెరువు, మే 1, ప్రభాతవార్త : మండలంలోని అల్లాపల్లి పంచాయితీ పరిధి గౌరాపురం గ్రామంలో లవప్ప అనే వ్యక్తి సోమవారం ఉరివేసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. గౌరాపురంలోని తన ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఇంటి పైకప్పు కొక్కికి తాడు బిగించి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. లవప్ప కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా సమీపస్తులు గమనించి తాడును కోసి ఓ ప్రైవేటు వాహనంలో ఓడీచెరువుకు అసుపత్రికి తరలించి అక్కడ నుంచి 108 వాహనంలో కదిరి ప్రభుత్వ అసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్య చికిత్స కోసం అనంతపురం తరలించినట్లు బంధువులు తెలిపారు. ఆత్మహత్యా యత్నానికి గల కారణాలు పోలసులు విచారణలో తెలియాల్సి ఉంది.

## ఘనంగా మే 'డే' దినోత్సవం

నంబులపూలకుంట,

మే 1, ప్రభాతవార్త:

మే 'డే ' సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కూడలి నందు సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు కల్పించిన హక్కు లను నేటి ప్రభుత్వాలు కాలరాస్తు న్నాయని పరామర్శించారు. కార్మికులకు చాలీచాలని జీతాలు అందజేస్తుందని తెలిపారు. అంతేకాకుండా తమ హక్కులను సాధించడం కార్మికులంతా ఏకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, రామాంజినేయులు, రామ్మోహన్, భవన నిర్మాణ కార్మికులు శ్రీరాములు, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణ చేస్తున్న సిఐటియు నాయకులు

## అమడగూరులో ఘనంగా మేడే దినోత్సవం

అమడగూరు, మే 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సోమవారం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తేదేపా నియోజకవర్గం కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి గుర్రంకొండ తిరుపాల్ ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలోని చికాగోలో వేలాది మంది కార్మికులు పనిగంటలు తగ్గించాలని, కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని 1886లో డిమాండ్ చేశారన్నారు. ఈ పోరాటంలో కొంత మంది కార్మికులు మృతి చెందడం జరిగిందన్నారు. అప్పటి ప్రభుత్వం కార్మికుల కష్టాన్ని గుర్తించి పనిగంటలు 18 గంటల నుండి 8 గంటలకు కుదించడం జరిగిందన్నారు. ఈ ఉద్యమం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమాలు మొదలయ్యాయన్నారు. ఇందులో భాగంగానే భారతదేశంలో 1923లో మద్రాసు రాష్ట్రంలో కార్మికులు అంతా లక్షల మంది ఉద్యమం మొదలుపెట్టి చాకిరి తగ్గించాలని 16 గంటల నుండి 8 గంటలకు కుదించాలని ఉద్యమం చేయడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం ఇతర దేశాల మాదిరిగా పనిగంటలు తగ్గించడంతో పాటు కనీస వేతన ం ప్రత్యేక చట్టం 1923లో తీసుకొచ్చిందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి రమణ, మాజీ ఎంపిపి రామచంద్ర, దొడ్డం మూర్తి, వల్లపి కృష్టప్ప, ఫోటో స్టూడియో మూర్తి, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, వాణిజ్యాశాఖ ఉపాధ్యక్షులు రవిచంద్ర, టైలర్ జయరామ్, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ టీడీపీ నేతలను పరామర్శించిన జెఎల్ మురళీ





టీడీపీ నేతలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తున్న జెఎల్ మురళీ

అనంతపురం అర్బన్, మే 1 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త నారాయణ గుండె ఆపరేషన్ చేసుకున్న విషయం తెలుసుకున్న అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్ సోమవారం ఉదయం ఓబుల్‌దేవ్ నగర్‌లో నారాయణ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆయన మెడికల్ ఖర్చు నిమిత్తం 10000 రూపాయలు నగదు నిత్యవసర వస్తువులు బియ్యం ప ఆకెట్లు సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.లింగారెడ్డి, మాజీ కాపు కార్పోరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్, అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ బోయ కృష్ణకుమార్, మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ రాష్ట్ర కార్దయర్శి సైపుద్దీన , సద్దల చెన్నప్ప, మణికంఠబాబు, చెక్క నాగేంద్రబాబు, అర్బన్ బ్యాంకు డైరెక్టర్లు వెంకటాద్రి, మనీ సుబ్రహ్మణ్యం, డిష్ ప్రకాష్, మార్కెట్ శ్రీధర్ రాయల్, టైలర్ రఫి, రాము, సురేష్, హరి, ఓబులేష్, బెస్త పవన్‌కుమార్, అనిల్ నాయుడు, నాగభూషణంగౌడ్, అంకె గంగాద్రి, సునీల్ తదితర నాయకులు పాల్గొని కృష్ణకుమార్ తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఇంటికి వెళ్లి నారాయణమ్మను నాయకులు పరామర్శించారు. బైకు యాక్సిడెంట్‌లో గాయపడిన మాజీ కార్పోరేటర్ సద్దల హేమలత కుమారుడు సద్దల ధనుంజయ విద్యుత్‌నగర్‌లోని కుమార్ ఆసుపత్రిలో ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకుని నాయకులు అక్కడికి వెళ్లి ధనుంజయ్ యోగ క్షేమాలు అడిగి పరామర్శించారు.

## శాంతి భద్రతలపై రాజీపడవద్దు

ఓబుళదేవరచెరువు, మే 1, ప్రభాతవార్త : శాంతి భద్రతల పరిరక్షణకు రాజీపడవద్దని పుట్ట పర్తి డిఎస్పీపి వాసుదేవన్ ఎస్సై గోపికి సూచించారు. పుట్టపర్తి నూతన డిఎస్పీపిగా సోమవారం వాసుదేవన్ బాధ్య తలు స్వీకరి ంచిన సందర్భంగా ఎస్సై మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపా రు. ఓడీచెరువు పోలీస్ స్టేషన్ కర్నాటక రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నందున ప్రత్యేక నిఘా ఉంచాలని ఈ సందర్భంగా డిఎస్పీ తెలియ చేశారన్నారు. ఎస్సై వెంట సిబ్బంది ఉన్నారు.



నూతన డిఎస్పీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సై

## ఓం ప్రకాష్ అంత్యక్రియలకు హాజరైన అత్తార్



ఓం ప్రకాష్ భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న అత్తార్ చాంద్‌బాషా

తనకల్లు, మే 1, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి రవీంద్రారెడ్డి కుమారుడు ఓ ంప్రకాష్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా వారి కుటుంబాన్ని పరామర్శించి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓం ప్రకాష్ చిన్న వయస్సులో మృతిచెందడం బాధాకరమని, మీ కుటుంబానికి నేను, మన పార్టీ అండగా ఉంటుందన్నారు. అత్తార్ చాంద్‌బాషాతో పాటు నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు.

## స్మశానవాటికకు భూమి పూజ



వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డికి పూలమాలలతో సత్కరిస్తున్న గ్రామస్తులు

తనకల్లు, మే 1, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కోటపల్లి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో సోమవారం వాల్మీకి విద్యాసంస్థల అధినేత, వైసిపి యువనాయకులు పవన్‌కుమార్‌రెడ్డి తన సొంత నిధులతో స్మశాన వాటిక భూమి క్లీన్ చేయడానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ స్మశానవాటికలు ఉన్నాయనీ, కోటపల్లి ఎస్‌సి కాలనీకి స్మశాన వాటిక లేనందున వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డి తన సొంత నిధులతో జేసిబిల సహాయంతో భూమిని క్లీన్ చేపించారన్నారు. ఏ నాయకుడు చేయలేనంత సహాయం చేస్తున్న వ్యక్తి, ఎవరికి ఏ ఆపద వచ్చినా తక్షణం ఆదుకునే వ్యక్తి ఎవరంటే వాల్మీకి పవన్ కుమార్‌రెడ్డి అని గర్వంగా చెప్పుకోవచ్చన్నారు. వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డికి వారి కుటుంబానికి ఎంతో రుణపడి రుణపడి ఉన్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మండల కన్వీనర్ తోపుపారేసు పాల్గొన్నారు.

## పెండేకల్లు డ్యాం నీటి లీకేజీలు అరికట్టి మా భూములు కాపాడండి

### -నరసాపురం రైతులు తహశీల్దార్‌కు వినతి



తహశీల్దార్‌తో మాట్లాడుతున్న నరసాపురం రైతులు

పెద్దపప్పూరు, మే 1 ప్రభాతవార్త

పెండేకల్లు డ్యాం గేట్ల ద్వారా నీరు లీకేజి అయి పంట పొలా లను ముంచు తున్నాయని మండ లంలోని నరసాపురం రైతులు తహశీల్దార్ షర్మిలకు సోమవారం వినతిప త్రం అందచేశారు. మండల కేంద్రంలో తహశీ ల్దార్ కార్యా లయంలో చేపట్టిన గ్రీవెన్స్ కార్యక్రమంలో నరసా పురం రైతులు పెద్దఎత్తున వచ్చి ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, వైసిపి నాయకులు రవిప్రసాద్‌రెడ్డిల ఆధ్వర్యం లో తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ డ్యాంకు వున్న గేట్లు మరమ్మతులకు లోనుకావడంతో డ్యాంలో వున్న నీరు బయటకు వస్తోందన్నారు. కాలువల ద్వారా పంట పొలాలకు వచ్చే నీరు ఎక్కువ కావడంతో పంట పొలాలపై పారుతూ పంట లను దెబ్బతీస్తున్నాయన్నారు. లీకేజీ నీటి ద్వారా దాదాపు 300 ఎకరాల్లో పంట సాగు చేసుకునేందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు. భూములు ఎప్పు డూ తడిగా వుంటూ తెల్లగా చౌడు ఏర్పడుతోందన్నారు. అధికారులు స్పంది ంచి డ్యాం లీకేజీలు అరికట్టి పంట పొలాలను కాపాడాలని వారు కోరారు.

## నేడు దేవాలయ కౌలు భూములకు వేలం

పెద్దపప్పూరు, మే 1 ప్రభాతవార్త

మండలంలోని పసలూరు, కుమ్మెత గ్రామాల్లో దేవాలయ కౌలుభూములకు మంగళవారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు అశ్వత్థం ఆలయ ఇఒ సుబ్రమణ్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు పసలూరు వద్ద మధ్యాహ్నం 2 గంటలకు కుమ్మెత గ్రామం వద్ద వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

